## నెలవారీ పొదుపు వాయిదాల పట్టిక

| ప్రవేశ వయస్సు | నెలవారీ పింఛను రూ.1000 | నెలవారీ పింఛను రూ.2000 | నెలవారీ పింఛను రూ.3000 | నెలవారీ పింఛను రూ.4000 | నెలవారీ పింఛను రూ.5000 |
|---|---|---|---|---|---|
| 18 | 42 | 84 | 126 | 168 | 210 |
| 20 | 50 | 100 | 150 | 198 | 248 |
| 25 | 76 | 151 | 226 | 301 | 376 |
| 30 | 116 | 231 | 347 | 462 | 577 |
| 35 | 181 | 362 | 543 | 722 | 902 |
| 40 | 291 | 582 | 873 | 1164 | 1454 |

**పరిపాలనా విభాగం :**

పింఛను నిధి నియంత్రణ మరియు అభివృద్ధి సంస్థ,
మొదటి అంతస్తు, ఐసీఏడీఆర్ బిల్డింగ్, ప్లాట్ నెం. 6. వసంత్ కుంజ్
ఇనిస్టిట్యూషనల్ ఏరియా, ఫేజ్ - II, న్యూఢిల్లీ - 110070

# అటల్ పింఛను యోజన

### జన ధన నుంచి జన సురక్ష

## భారత ప్రభుత్వం అందిస్తున్న పింఛను భరోసా

(పింఛను రహిత సమాజం నుంచి పింఛను సహిత సమాజం కోసం
భారత ప్రభుత్వ బృహత్తర ప్రయత్నం)

## అటల్ పింఛను యోజన (ఏపివై) గురించి క్లుప్తంగా

పేద కార్మికులు ఉద్యోగ విరమణ అనంతరం వారి వృద్ధాప్యంలో ఆదాయ భద్రత కోసం డబ్బు దాచుకునేలా భారత ప్రభుత్వం ఆలోచనల నుంచి ఈ పథకం పుట్టింది. అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులు ఎదుర్కొనే సుదీర్ఘ సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ విరమణ అనంతరం ఆనందంగా జీవించేందుకు స్వచ్ఛందంగా పొదుపు చేసేలా ప్రోత్సహించడం.

- ఈ దిశగా 2015 -16 బడ్జెట్లో భారత ప్రభుత్వం అటల్ పింఛను పథకాన్ని ప్రకటించింది. అసంఘటిత రంగాల్లో పనిచేసే పైరులందరి కోసం ఏపీవైరూపొందించబడింది.
- ఇది జాతీయ పింఛను వ్యవస్థను అనుసరించి పింఛను నిధుల నియంత్రణ మరియు అభివృద్ధి సంస్థ (PFRDA ) ద్వారా రూపొందించిన పథకం.

## అటల్ పింఛను యోజన ముఖ్యాంశాలు

- ఏపివై పథకంలో నమోదు చేయించుక్ను వారికి నెలకు కచ్చితంగా రూ.1000 నుంచి రూ. 5000 వరకు పింఛను లభిస్తుంది.
- కనీస మొత్తం పింఛను ప్రయోజనానికి భారత ప్రభుత్వం హామీ ఇస్తుంది.
- సభ్యులు చేసే పొదుపు మొత్తంలో 50% లేదా ఏడాదికి రూ.1000/- ఏది తక్కువైతే అది భారత ప్రభుత్వం అందిస్తుంది. చట్టబద్ధమైన ఎలాంటి సాంఘిక భద్రతా పథకాలు వర్తించని మరియు ఆదాయపు పన్ను చెల్లించే పరిధిలో లేని వారికి మత్రమే ప్రభుత్వ సహ విరాళం అందుతుంది. ఐదేళ్ల కాలపరిమితికి జూన్ 1, 2015 నుంచి 31, డిసెంబర్ 2015 మధ్య ఈ పథకంలో చేరే అర్హులైన ప్రతి సభ్యుడికి భారత ప్రభుత్వం సహాయం అందిస్తుంది. ఏపీవై పథకం క్రింద ఐదేళ్ల వరకు ప్రభుత్వం నుంచి సహవిరాళం అందించబడుతుంది. స్వావలంబన్ నుంచి ఏపివైకి మారే లబ్ధిదారులతో సహా పథకం సభ్యులందరికీ ఐదేళ్లపాటు మాత్రవే ప్రభుత్వ సహాయం అందించబడుతుంది.
- అన్ని బ్యాంకుల ఖాతాదారులు ఏపివైలో చేరేందుకు అర్హులే.

## అర్హత

- 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్కులైన భారతీయులందరూ ఏపీవై పథకంలో చేరవచ్చు.
- 'ఆధార్' దీనికి ప్రాథమిక 'కేవైసి' అవుతుంది. ఈ పథకాన్ని సమర్థంగా నిర్వహించేందుకు వినియోగదారుల ఆధార్ మరియు మొబైల్ నెంబర్ ఇవ్వాలని కోరబడుచున్నది. రిజిస్ట్రేషన్ సమయంలో ఆధార్ వివరాలు అందుబాటులో లేకపోతే తర్వాత ఇవ్వవచ్చు.

## పొదుపు వాయిదాలు విఫలమైతే అపరాధ రుసుము

పొదుపు వాయిదాలు ఆలస్యంగా కడితే బ్యాంకులు అదనపు సొమ్ము వసూలు చేయాల్సి ఉంటుంది. ఆ మొత్తం నెలకు రూ.1/- నుంచి రూ. 10/- వరకు క్రింద చూపిన విధంగా ఉంటుంది.

- వాయిదా నెలకు రూ 100/- వరకు అయితే రుసుము నెలకు రూ. 1/-
- వాయిదా నెలకు రూ. 101/- నుంచి 500/- వరకు అయితే రుసుము నెలకు రూ.2/-.
- వాయిదా నెలకు రూ. 501/- నుంచి 1000/- వరకు అయితే రుసుము నెలకు రూ. 5/-
- వాయిదా నెలకు రూ. 1001/- కి పైబడి అయితే రుసుము నెలకు రూ. 10/-
- ఖాతాదారుడి పింఛనులో వడ్డీ / అపరాధ రుసుము పింఛను మూలధనంలో భాగంగా ఉంటాయి.

## ఖాతాదారుడికి ముఖ్యమైన సమాచారం

- పొదుపు వాయిదాలు నిలిపివేసినట్లయితే పరిణామాలు ఈ క్రింది విధంగా ఉంటాయి.
- 6 నెలల తర్వాత ఖాతా స్తంభింపబడుతుంది.
- 12 నెలల తర్వాత ఖాతాలో లావాదేవీలు ఆగిపోతాయి.
- 24 నెలల తర్వాత ఖాతా మూసివేయబడుతుంది.
- ఖాతాదారుడు 'స్వయంచాలక ఖర్చు' పద్ధతిలో తన ఖాతా నుంచి పొదుపు వాయిదా వసూలుకు వీలుగా ఖాతాలో తగినంత మొత్తాన్ని నిల్వ ఉంచాలి.

## నిష్క్రమణ :

### 60 ఏళ్ళ వయస్సు వచ్చిన తర్వాత :

పింఛను మొత్తాన్ని 100% యాన్యుటైజేషన్ చేసుకునేందుకు అనుమతిస్తారు. అప్పటినుంచి ఖాతాదారుడికి నెలవారి పింఛను అందుబాటులోకి వస్తుంది.

### ఏదైనా కారణంతో ఖాతాదారుడు మరణిస్తే :

ఖాతాదారుడు ఏదైనా కారణంతో మరణిస్తే పింఛన్ వారి జీవిత భాగస్వామికి అందించబడుతుంది. ఇద్దరూ మరణిస్తే (ఖాతాదారుడు మరియు జీవిత భాగస్వామి) పింఛను మొత్తం నామినీకి అందజేయడం జరుగుతుంది.

### 60 ఏళ్ళ కంటే ముందే తీసుకోవాలనుకుంటే:

కొన్ని ప్రత్యేక సందర్భాలు అంటే లబ్ధిదారుడు మరణిస్తే లేదా నయంకాని వ్యాధితో బాధపడుతుంటే 60 ఏళ్లకంటే ముందే పింఛను మొత్తాన్ని తీసుకునేందుకు అనుమతిస్తారు. లేకుంటే ముందస్తు చెల్లింపు అనుమతించబడదు.